## ఉపాధి కోసం
# పొరుగు రాష్ట్రాల నుంచి ఇక్కడికి..

- దేవరుప్పులకు వస్తున్న ఆంధ్రా, కర్ణాటక, మహారాష్ట్ర కూలీలు
- వ్యవసాయ పనులతో సుమారు 600 మందికి ఉపాధి

దేవరుప్పుల, నవంబర్ 23 : స్వరాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరిగి సమృద్ధిగా పంటలు పండుతుండడంతో ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాల నుంచి వందలాదిగా వలస కూలీలు ఇక్కడికి వస్తున్నారు. దేవరుప్పుల మండలంలోని కడవెండి, నీర్మాల నల్ల కుంట తండాతో పాటు పలు గ్రామాల్లో 600 మంది వలస కూలీలు నెల రోజులుగా పత్తి చేన్లలో పనులు చేస్తున్నారు. మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి 60 మంది కూలీలు, ఆంధ్రప్రదేశ్ నుంచి 100 మంది కూలీలు మండలంలోని నల్లకుంట తండాతో పాటు పలు తండాలకు వలస వస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ జిల్లా నుంచి వంద మంది, నీర్మాల, కడవెండి గ్రామాలకు వచ్చి ఉపాధి పొందుతున్నారు. వీరందరికీ స్థానిక రైతులు ఆశ్రయం కల్పించి పత్తి ఏరిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయంలో పెను మార్పులు తీసుకొచ్చిన నేపథ్యంలో వేలాది మందికి ఉపాధి లభిస్తున్నది. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు నిర్మించడంతోపాటు వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. పంటల పెట్టుబడికి రైతుబంధు సాయం చేయడంతో మన రాష్ట్రంలోని రైతులకు మేలు జరిగిందని పలువురు తెలిపారు. దీంతో పొరుగు రాష్ట్రాల నుంచి అనేక మందికి ఇక్కడికి వస్తున్నారని వివరించారు.



దేవరుప్పులలో పత్తి ఏరిన అనంతరం ట్రాక్టర్‌పై వస్తున్న మహారాష్ట్రలోని నాందేడ్ ప్రాంతానికి చెందిన కూలీలు



జనగామ పట్టణంలోని 1వ వార్డులో ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా సతీమణి నీలిమ



సిద్దెంకిలో నమూనా బ్యాలెట్‌తో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**ఇంటింటి ప్రచారంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా సతీమణి నీలిమ**

జనగామ చౌరస్తా, నవంబర్ 23 : బీఆర్‌ఎస్ జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పల్లా సతీమణి నీలిమ అన్నారు. గురువారం జనగామ పట్టణ కేంద్రంలోని ఒకటో వార్డులో ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ పాలనలో చేపట్టి అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఒకటో వార్డు ఇన్‌చార్జి కేశిరెడ్డి రాకేశ్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సేవెల్లి మధుసూదన్, మాజీ కౌన్సిలర్ కన్నారపు ఉపేందర్, వార్డు అధ్యక్ష కార్యదర్శులు తాళ్లపల్లి సురేశ్, మోతె ఐలయ్య, సీనియర్ నాయకులు సత్తిరెడ్డి, చింతల మహేశ్, రాజేందర్, ప్రదీప్, వంశీకృష్ణ, రాజు, దుర్గా ప్రసాద్, విష్ణు పాల్గొన్నారు.

**నమూనా బ్యాలెట్‌తో నాయకుల ప్రచారం**

జనగామ రూరల్ : జనగామ మండలంలోని సిద్దెంకి గ్రామంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు కోరుతూ బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు మడిపల్లి సుధాకర్‌గౌడ్, పార్టీ శ్రేణులు నమూనా బ్యాలెట్‌తో ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. పల్లా గెలుపు అభివృద్ధికి మలుపు అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా : పల్లా**

జనగామ చౌరస్తా, నవంబర్ 23 : జనగామ పట్టణ కేంద్రానికి చెందిన 16వ వార్డు బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కాసర్ల శంకర్ గుండెపోటుతో మృతి చెందగా గురువారం ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. శంకర్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి, కార్యదర్శి ఊడ్గుల నర్సింహులు, మీడియా ఇన్‌చార్జి బండ యాదగిరిరెడ్డి, కౌన్సిలర్లు మల్లిగారి చంద్రకళారాజు, కర్రె శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అభ్యర్థుల వ్యయ వివరాలను పరిశీలించాలి

**రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకుడు బీఆర్ బాలకృష్ణ**



సమావేశంలో మాట్లాడుతున్న వ్యయ పరిశీలకుడు బాలకృష్ణ

జనగామ చౌరస్తా, నవంబర్ 23 : శాసన సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల వ్యయ వివరాలను రోజూవారీగా క్షుణ్ణంగా పరిశీలించాలని రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకుడు బీఆర్ బాలకృష్ణ అన్నారు. గురువారం జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్ (1950), వీడియో సర్వేలైన్స్ సిస్టం, సీ-విజిల్, సువిధ, మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్, సోషల్ మీడియా మానిటరింగ్ సెల్‌ను పరిశీలించారు. జిల్లా ఎన్నికల అధికారి సీహెచ్ శివలింగయ్య, వ్యయ పరిశీలకుడు తులేశ్వర్ ప్రసాద్, గన్నత్ ఝ, డీసీపీ సీతారాంతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల ప్రకారం వ్యయ పట్టికలు, సీజింగ్ చేసిన వివరాలు, ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఆదాయపు పన్ను, బ్యాంకింగ్ లావాదేవీలు, అనుమానిత చెల్లింపు వార్తలు, సోషల్ మీడియా, వాట్సాప్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌ను నిత్యం గమనిస్తుండాలని ఆదేశించారు.

**ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు**

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య తెలిపారు. జిల్లాలోని జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రత్యేక నోడల్ అధికారులను నియమించి ఎన్నికలు సజావుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, నోడల్ అధికారులు ఇస్మాయిల్, వినోద్ కుమార్, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, రాంప్రసాద్, దుర్గారావు, ఎంసీ ఎంసీ కమిటీ సభ్యులు కన్నా పరశురాములు, మణి, ఏవో రవీందర్ పాల్గొన్నారు.

# రూ.10 లక్షలతో సాయిబాబా ఆలయ పునరుద్ధరణ



సాయిబాబా ఆలయ పునరుద్ధరణ భూమి పూజలో గంగసాని రంజిత్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు

లింగాలఘనపురం; నవంబర్ 23 : మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయ పునరుద్ధరణకు మాజీ జడ్పీటీసీ గంగసాని రంజిత్‌రెడ్డి విరాళం ప్రకటించారు. మండల కేంద్రంలో పదేళ్ల క్రితం ఈ ఆలయాన్ని నిర్మించారు. అరకొర వసతులతో ఉండడంతో పునరుద్ధరణ కమిటీగా ఏర్పడి ఆలయాన్ని విశాలంగా అన్ని వసతులతో పునర్ నిర్మించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో గురువారం ఆలయ పునరుద్ధరణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ గంగసాని రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయ పునరుద్ధరణకు రూ.10 లక్షలు విరాళం అందిస్తున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో పురోహితుడు అవ్వారు ఉమానాథ్‌శర్మ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాదం విజయమనోహర్, పులకరం నాగరాజు, ఇటికల భాస్కర్, కేమిడి భిక్షపతి, ఇటికల సత్యనారాయణ, గవ్వల మల్లేశం, మేడె తిరుమల్, గట్టగల్ల విష్ణు,వేముల శ్రీనివాస్, గట్టగల్ల ఎల్లయ్య,తూడి వెంకటేశ్, బోయిని వెంకటేశ్, గవ్వల సాయిరాం, ఇటికల చందు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో
# వ్యక్తి మృతి

నర్మెట, నవంబర్ 23: ఆటో ద్విచక్రవాహనం ఢీకొని ఒకరు అక్కడిక్కడే మృతిచెందిన ఘటన మండలంలోని సూర్యబండతండాలో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. నర్మెట ఎస్సై కన్నెబోయిన శ్రీకాంత్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మచ్చుపహాడ్ గ్రామానికి చెందిన కార్ల బుచ్చిరెడ్డి(46) తన ద్విచక్రవాహనం పై రఘునాథపల్లి వైపు నుండి మచ్చుపహాడ్‌కు వస్తుండగా సూర్యబండతండాకు చేరుకునేసరికి ఎదురుగా అమ్మపురం గ్రామానికి చెందిన దొంతరబోయిన రాజశేఖర్ ప్యాసింజర్ ఆటోతో ఢీకొనడంతో కర్ల బుచ్చిరెడ్డి రోడ్డుపై పడి అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడికి ఇద్దరు పిల్లలు, మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## తాటిచెట్టు పై నుంచి పడి
# గీత కార్మికుడి మృతి

జఫర్‌గఢ్, నవంబర్ 23 : మండలంలోని ఉప్పుగల్లు గ్రామానికి చెందిన నాయిని కుమారస్వామి(50) తాటిచెట్టు పై నుంచి పడి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పుగల్లుకు చెందిన గీత కార్మికుడు కుమారస్వామి గురువారం సాయంత్రం తాటి వనానికి వెళ్లాడు. ఈ క్రమంలో కల్లు తీసేందుకు తాటి చెట్టు ఎక్కుతుండగా మోకు జారడంతో చెట్టుపై నుంచి కింద పడ్డాడు. తీవ్ర గాయాలు కావడంతో కుమారస్వామి అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతుడికి భార్య సుజాత, ఇద్దరు కుమారులు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై మహేందర్, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన కుమారస్వామి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదు కోవాలని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అద్యక్షుడు గడ్డం రాజు, ఉప్పుగల్లు ఉప సర్పంచ్ నాయిని నరేశ్‌గౌడ్ కోరారు. ఈ మేరకు ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, NAVAL KISHORE BHATTAD (Old Name ) S/o. MURALIDHAR BHATTAD, R/o. Villa No. 62, Ramky Enclave, Station Road, Warangal 506002, T.S., have changed my name as NAVAL KISHOR BHATTAD (New Name) S/o. MURALIDHAR BHATTAD
NTW-000

WANTED
★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

CHANGE OF NAME
★I, SYED MUMTAZ BEGUM, R/o. H.No. 1-9-636, Police Colony, Basith Nagar, Subedari, Hanamkonda-Warangal, TS. Changed My Name as MUMTAZ BEGUM, W/o. Syed Nawab.
NT-313156

CHANGE OF NAME
★I, BOBBILI NARSAIAH, S/o. Lingaiah, R/o. 3-8/A, BC Colony, Jayapuram, Dist. Mahabubad, TS. I have Changed My Name as BOBBALA NARSAIAH, S/o. Bobbala Lingaiah.
NT-313156

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA: 9182777563, 9182777618, 9182777213
WARANAGAL: 9182777556, 9182777557, 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565